
# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023
RAJANNA SIRCILLA
పేజీలు : 12
PAGES

# సింగరేణి.. అన్నం పెట్టిన తల్లి

గోదావరిఖని: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన సింగరేణి కార్మికులు, సీఎం కేసీఆర్, రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

సింగరేణి అంటే తెలంగాణకు అన్నం పెట్టిన తల్లి అని, మన కొంగుబంగారమని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్ఘాటించారు. సంస్థను కాపాడుకోవడంతోపాటు మరింత విస్తరించుకునే విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేదిలేదని స్పష్టం చేశారు. కార్మికుల శ్రేయస్సు, సింగరేణి బతుకుదెరువును మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన రామగుండం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన కష్టాలు, ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయం, సింగరేణిని కాంగ్రెస్ ముంచిన తీరు.. స్వరాష్ట్రంలో సాధించిన విజయాలు, సింగరేణి సంస్థను ఆదుకున్న తీరును వివరించారు. ఉద్యమం సమయంలోనే ఈ ప్రాంత సమస్యలన్నింటినీ గుర్తించామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని చెప్పారు. ₹600 కోట్ల మారటోరియంలో ఉండి మునగడానికి సిద్ధంగా ఉన్న సింగరేణిని కాపాడుకున్నామని, ₹2,200 కోట్ల లాభాల్లోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఇతర మైనింగ్స్ అన్నీ సింగరేణికి అప్పగిస్తామని, కార్మికులు ఇచ్చే పెర్క్స్‌టాక్స్ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.

-కరీంనగర్, నవంబర్ 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- తెలంగాణ మన కొంగు బంగారం
- సింగరేణిని ముంచింది.. తెలంగాణను వంచించింది కాంగ్రెస్సే
- నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాట పట్టించినం
- డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించుకున్నం
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్మికులకు 32 శాతం లాభాల వాటా ఇస్తున్నం
- రాష్ట్రంలోని ఇతర మైనింగ్స్ అన్నీ సింగరేణికే అప్పగిస్తం
- కార్మికులకు పెర్క్స్‌పన్ను మినహాయింపు చేస్త
- చందర్‌ను గెలిపిస్తే గొప్ప పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్త
- రామగుండం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

.. 2లో



వేములవాడలోని సంగీత నిలయం సమావేశంలో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, పక్కన ఎమ్మెల్యే రమేశ్ బాబు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

# అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి

- ఇంటింటికెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించండి
- 26న సీఎం సభను విజయవంతం చేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడతో కలిసి నియోజకవర్గస్థాయి సమావేశం

..12లో

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- కేసీఆర్ పాలనలో గ్రామాల్లో ప్రగతి కాంతులు
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- బోయినపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం

..9లో

# మీ దరిద్రపు పాలన మాకద్దు

- నాడు ఎన్ని కష్టాలు పెట్టారో మేం మరిచిపోలే
- యాభై ఏండ్లు పాలించి చేసింది గుండు సున్నా
- కరెంట్ కాటకలుపుతరు.. బతుకులు ఆగం చేస్తరు
- 24 గంటలు ఉండంగ.. మీరేచ్చిది ఎందుకు..?
- తెలివి ఉన్నోడు ఎవడన్నా.. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా..?
- మా బతుకు మమ్ముల బతుకనియ్యండి.. మా తెరువు రావద్దు
- స్పష్టం చేస్తున్న రైతులోకం

‘కాంగ్రెసోళ్లది ఏనాడైనా ఎవుసం చేసినా ముఖమేనా.. నాగలి పట్టిన్రా.. ఇత్తులు ఏసిన్రా.. ఎన్నడైనా రైతుల బాధలు తెలుసుకున్నరా.. మా కష్టాలు, కన్నీళ్లు పట్టించుకున్నరా.. అప్పుల పాలై సచ్చిపోతున్నా పట్టించుకోకపోతిరి? ఇప్పుడు ఎన్నికలున్నయని మళ్లీ వస్తున్నరు. నోటికి ఏదొస్తే అది ఈజీగా మాట్లాడుతున్రు. మూడు గంటల కరెంట్ చాలంటున్రు. ఎట్ల సరిపోతదని మేం అడిగితే మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటున్రు? ఎట్లా పెట్టుకుంటం. లచ్చ రూపాయలు ఎక్కన్నుంచి తెస్తం?’ అని జిల్లా రైతులు ఆగ్రహిస్తున్నరు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాయమాటలపై మండిపడుతున్నారు. నాడు అరిగోస పెట్టారని, అప్పటి బాధలు ఇంకా మరిచిపోలేదని గుర్తు చేస్తున్నారు. మళ్లీ తమ జీవితాలతో ఆడుకోవద్దని, ఈ ఎన్నికల్లో మీ పార్టీని తీసి బంగాళాఖాతంలో వేస్తామని హెచ్చరిస్తున్నారు. పదేండ్ల నుంచి తమను కంటికి రెప్పలా కాపాడుతున్న కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 24(నమస్తే తెలంగాణ)




కాంగ్రెస్ పాలనలో రైతుల గోస చెప్పలేనిది. పక్కనున్న జాగకొంటే నా పొంటి చేయించుకునేందుకు నరకంజూసిన. పట్వారీలదే పెత్తనముండేది. వాళ్లు ఏది చెబితే అదే ఎమ్మార్వోలు రాత్తుండే. పైసలిత్తనే పని. పహాణీలో పేరు, పట్టాదారు పాస్‌బుక్ కోసం తిరిగితిరిగి బేజారైనం. తహసీల్ ఆఫీసుకు పోతే సార్లు ఉండకపోతుండె. ఉన్నా గానీ రేపుమాపు అంటూ తిప్పుకుంటుండె. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ పుణ్యమా అని తెచ్చిన ధరణి మంచిగున్నది. ఊళ్లనే మీ సేవలో దరఖాస్తు పెట్టుకుంటే మరుసటి రోజు అద్దగంటలోనే పనైపోతంది. నాడు కొన్న భూముల పేరు మార్పిడి ఇప్పుడుజేసుకున్నం. పైసా ఖర్చులేదు. మధ్యలో దళారీలేడు. తహసీల్ ఆఫీసుకుపోతే వేలిముద్ర తీసుకుని ఫొటో దిగంగనే పాసుబుక్కు చేతికిచ్చిన్రు. దళారీలకు పనిలేకుంటయ్యింది కాబట్టే మంచిగున్న ధరణిని వద్దంటూ లొల్లిజేత్తన్నరు. ధరణి తీసేస్తమని, బంగాళాఖాతంలో వేస్తమని అంటున్నరు. మళ్ల మమ్మల్ని ముంచే కుట్ర చేస్తున్నరు. కాంగ్రెస్ మళ్లత్తే గోసపడక తప్పదు. మీరు వద్దు.. మీ భూమాత పోర్టల్ వద్దు. ధరణే మంచిగున్నది.

- వనపట్ల నర్సింహారెడ్డి, అనుపురం (రాజన్న సిరిసిల్ల)

.. 10లో

## కరెంటు దొంగోలే వచ్చిపోతుండె..

కాంగ్రెస్ పాలనలో అంతాచీకటే. ఊళ్ల లైట్లు ఎలుగలేదు. పొలంకాడ మోటరు తిరుగలేదు. పడరానిపాట్లు పడ్డం. కరెంటు దొంగోలే వచ్చిపోతుండె. మబ్బుల మూడు గంటలకు కట్టె చేతపట్టుకొని పొలం కాడికిపోతే, గుడ్డెలుగులు ఏడొచ్చి పాణం తీత్తయోనన్న భయం. అడవిపందులు ఎక్కడ మీదపడి కరుత్తయన్న గుబులు. కరెంటు వచ్చే సంగతీ పోయే సంగతీ అసలే తెలువకుంటే. ఐదెకరాల్లో ఎకరాల్లో వరి ఎత్తే తుటు కు తుటుకుమంటు పోస్తే నీళ్లతోటి నాలుగు గుంటలన్న తడవలె. అప్పుడు ఏం చేసిన్రో మాకు తెల్వదా..? ఇప్పుడేం చేత్తరో మాకు తెల్వదా..? మూడు గంటల కరెంటిత్తే ఇత్తమంటున్నరు. 10హెచ్‌పీ మోటరు పెట్టుకోమంటున్నరు? రైతులకు ఏమిజేసింద్రని మళ్ల వత్తన్నరు? కేసీఆర్ పుణ్యమా అని కరెంటు కొరతలేదు. ఒక్కసారి స్టార్టర్ ఒత్తితే పొలమంతా పారుతంది. కంటి నిండా నిద్రపోతున్నం. సూడబుద్ధికాక మళ్లేమో జేత్తమని నీతులు చెబుతున్నరు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ వనవాసమే.



- పొన్నం బలరాం, బస్వాపూర్, తంగళ్లపల్లి మండలం (రాజన్న సిరిసిల్ల)

.. 11లో